అగస్టు 20,
హైదరాబాద్.

రైతుబంధు జీవితబీమా, వానాకాలంలో పంటల సాగు, పంటల బీమా, మొక్కజొన్నపై కత్తెర పురుగు నివారణ, అధిక వర్షాలతో పంట నష్టంపై అంచనాలు వంటి అంశాలపై జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి.

ఈరోజు సచివాలయం నుండి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు రైతుబంధు జీవిత బీమాను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 26,52,741 మంది రైతులకు సంబందించిన రైతుల బీమా బాండ్ల ముద్రణ, పంపిణీ జరిగిందన్నారు. బీమా పథకం అమలుపై అధికారుల స్పందన బాగుంది, అధికారులు క్షేత్రస్థాయిలో ఇదే ఒరవడిని కొనసాగించాలి. దురదృష్టవశాత్తు రైతు మరణించి దుఃఖంలో ఉన్న కుటుంబానికి అత్యంత త్వరగా కవరేజి రూ. 5 లక్షలను అందించాలి. నామినికి తక్కువ సమయంలో బీమా పరిహారం ఇప్పించడం అధికారుల సమర్ధతపై ఆదారపడి ఉంటుంది. రైతుబంధు జీవిత బీమా పథకంలో రాష్ట్రంలో ఇప్పటి వరకు 135 మంది రైతుల మరణాలు నమోదు కాగా 110 మంది వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేసారు. 107 మంది మంది రైతుల విరాలను LIC కి పంపగా 75 మంది నామిని ఖాతాలలోకి బీమా కవరేజి రూ. 5 లక్షలు ట్రాన్స్ ఫర్ చేయడం జరిగింది.

రైతు బీమాపై రైతులలో ప్రచారం నిర్వహించాలి. ఈ నెల చివరి వరకు వరి పంటకు బీమా గడువు ఉన్నది. లోన్ తీసుకున్న రైతులకు సంబందించిన ప్రీమియంను బ్యాంకులు అటోమెటిక్ గా కట్ చేసుకున్నారు. నాన్ లోని ఫార్మర్స్ స్థానికంగా ఉన్న కామన్ సర్వీస్ సెంటర్ (CSC) లలో ప్రీమియం చెల్లించే విదంగా రైతులలో ప్రచారం నిర్వహించాలి.

గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని మొక్కజొన్నపై కత్తెర పురుగు సోకినట్లు నివేదికలు వచ్చాయి. దీనిపై విస్తృతంగా ప్రచారం చేయాలి. ప్రారంభ దశలోనే దీనిని గుర్తించి నివారణ చర్యలను తీసుకోవాలి. ముఖ్యంగా స్థానిక న్యూస్ చానళ్ళు, వార్తా పత్రికల ద్వారా రైతులలో అవగాహన తీసుకువచ్చి యుద్ధ ప్రాతిపాదికన నివారణ చర్యలను చేపట్టాలి. అందరం కలిసి నివారిస్తేనే దీనిని సమూలంగా నివారించడానికి అవకాశం ఉంది.

రాష్ట్రంలో వానాకాలం సాగు 86 శాతానికి చేరుకుంది.1.08 కోట్ల ఎకరాలలో సాధారణ విస్తీర్ణం కాగా ఇప్పటివరకు 94 లక్షల ఎకరాలలో పంటలను సాగు చేశారు. గత ఏడాదితో పోల్చితే 6 లక్షల ఎకరాలలో ఎక్కువగా సాగయింది. గత కొన్ని రోజులుగా మంచి వర్షాలు కురిసి నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్ మరియు ఇతర ప్రాజెక్టులు, చెరువులలోకి నీరు పుష్కలంగా చేరుతున్నందున సాగు విస్తీర్ణం మరింతగా పెరుగుతుంది. అదిలాబాద్ (102), మంచిర్యాల (102) మహబూబ్ నగర్ (102)తో ముందుండగా సూర్యాపేట (62), మెదక్ (67) అదేవిదంగా ఖమ్మం, వరంగల్ , మెదక్, వనపర్తి, జోగులాంబ గద్వాల వెనుకంజలో ఉన్నాయి. గత వారం రోజులుగా ఈ జిల్లాలలో మంచి వర్షాలు కురుస్తుండడంతో పాటు ప్రాజెక్టులలోకి వరదనీరు వస్తున్నందున సాగు విస్తీర్ణం పూర్తిస్థాయికి చేరుకుంటుందని ఆశిస్తున్నాం.

అదేవిదంగా కొన్ని జిల్లాలలో ముఖ్యంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో అధిక వర్షాలతో కొంత పంట నష్టం సంభవించినట్టు నివేదికలు వచ్చాయి. అదిలాబాద్ జిల్లాలో కాటన్ 97,000 ఎకరాలు, కంది 8,200 ఎకరాలలో నష్టం సంభవించినట్లు నివేదికలు వచ్చాయి. అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు వివరాలను సేకరించి తక్షణమే బీమా కంపెనీలకు డేటా పంపించాలి.

పంట నష్టంపై రైతులకు పరిహారం సక్రమంగా అందించడానికి ప్రభుత్వం గట్టిగా కృషి చేస్తుంది. గతంలో రైతులు ప్రీమియం కట్టినా ప్రభుత్వాలు పట్టించుకోనందున పరిహారం రాలేదు. దీనితో రైతులు కూడా నిరాసక్తత కనిపించేవారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక పరిస్థితులలో పూర్తిగా మార్పు వచ్చింది. 2015-16 వానాకాలం, యాసంగికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాటా ప్రీమియం రూ. 70.49 కోట్లను చెల్లించింది. దీనికి గాను బీమా కంపెనీలు రూ. 258.52 కోట్ల పరిహారం రైతులకు బ్యాంకు ఖాతాల ద్వారా అందింస్తాయి.అదేవిదంగా 2017 వానాకాలంలో రూ 222.55 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా చెల్లించింది, బీమా కంపెనీలు రూ. 496.98 కోట్లను రైతులకు అందించనున్నాయి.

మొత్తం రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ. 293.03 కోట్ల ప్రీమియం చెల్లించింది, బీమా కంపెనీలు రైతులకు రూ. 755.50 కోట్ల నష్టపరిహారం అందించనున్నాయి. త్వరలోనే ఈ మొత్తం బ్యాంకుల ఖాతాల ద్వారా ఆయా రైతులకు చెల్లించబడును.ఈ వివరాలను గ్రామాల వారిగా ఆయా జిల్లాల మంత్రులు, శాసనసభ్యులకు పంపిస్తున్నాం. దీనితో రైతులకు నమ్మకం కలిగి ఉత్సాహంతో మరిత మంది ముందుకు వస్తారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సి. పార్ధసారది IAS , మాట్లాడుతూ కత్తెర పురుగును మన దేశంలో మొదట కర్ణాటకలో గుర్తించారు. ఇప్పుడు అది వేగంగా నాలుగు రాష్ట్రాలకు విస్తరించింది. రాష్ట్రంలోని 13

జిల్లాలకు విస్తరించినట్లు నివేదికలు వస్తున్నాయి. ఈ కత్తెర పురుగు జన్మస్థానం ఉత్తర అమెరికా, తదుపరి ఆఫ్రికా కు వ్యాపించింది. ఈ పురుగు రోజుకు 100 కిలో మీటర్లు కూడా ప్రయాణించగలదు. మొదట మొక్కజొన్నపై ఆశించినప్పటికి తదుపరి దశలో ఇతర అన్ని రకాల పంటలపై ప్రభావం చూపిస్తుందన్నారు. దీని నివారణకై జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల మధ్య సహకారంతో  ఐకార్ ద్వారా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిధ్యాలయం వైస్ చాన్సలర్ వి. ప్రవీణ్ రావు మాట్లాడుతూ కత్తెర పురుగును మన శాస్త్రవేత్తలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. వ్యవసాయ క్షేత్రాలను కూడా పరిశీలించాం. శాంపిళ్ళను సేకరించి బెంగుళూరు లోని పరిశోధనాశాలలకు పంపించాం. దీని నివారణకు ఇయోమెట్ బెంజైట్ ను లీటరుకు 0.4 గ్రాముల చొప్పున ఎకరాకు 80 గ్రాములను సాయంత్రం వేళలో పిచికారి చేయాలి.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ శాఖలోని పలు విభాగాల  ఆధికారులు పాల్గొన్నారు.